భారత అత్యున్నత న్యాయస్థానములో

కర్ణాటకపవర్ట్రాన్స్మిషన్కార్పొరేషన్ లిమిటెడ్ మరియు యితరులు

v.

శ్రీ. బి.జి. మనమోహనప్రియాంక మరియు యితరులు

A (సివిల్అప్పీల్సంఖ్య2702 ఆఫ్2023)

28 ఏప్రిల్2023

**(ఎం.ఆర్. షామరియుసి. టి. రవికుమార్, జె.జె.)**

*సర్వీస్లా- వేతనసవరణ- అర్హత- నిలుపుదల: 27.09.2006 మరియు02.06.2008 నాటి శాఖాపరమైన ఆదేశాలు/ఆర్డర్లనుసంయుక్తంగాచదివితే, 02.06.2008 నాటి శాఖాపరమైన ఆదేశాలు/ఆర్డర్లోపేర్కొన్న షరతులకులోబడిఉన్న ఉద్యోగులందరూ01.04.2003 నాటికి వారు*

ఉద్యోగంలో వున్నారా లేరా అన్నదానికి సంభంధం లేకుండా, ప్రస్తుతవేతనానికిఅదనంగా2% అదనపువేతనాన్నిపొందడానికిఅర్హులు. 01.04.2003 నాటికిఇంజనీర్లు(ఎలక్ట్రికల్) నియమించబడలేదు. వారుతరువాత2007 సంవత్సరంలోనియమించబడ్డారు.అందువల్ల, అదనపు2% కుఅర్హతలేదు- అయితే, ప్రతివాదులవేతనస్కేలునుబేసిక్కు2% జోడించడంద్వారాసవరించాలనిఆదేశించడంలో సింగిల్జడ్జిమరియుహైకోర్టుడివిజన్బెంచ్తప్పుచేశారు.

వారినియామకతేదీనుండి వారు స్వయంచాలకంగా/ఆటోమేటిక్ గా అర్హులుకాదు - ప్రతివాదులు అసిస్టెంట్ఎగ్జిక్యూటివ్ఇంజనీర్(ఎలక్ట్రికల్) లు 02.06.2008 నాటి శాఖాపరమైన ఆదేశాలు/ఆర్డర్ లో పేర్కొన్న షరతులకు లోబడి, అంటే సంబంధిత అధికారుల పనితీరు లక్ష్యాలను సాధించడానికి

*లోబడి.ప్రస్తుతవేతనానికిఅదనంగా2%*

*అదనపు2% పొందడానికిఅర్హులు.*

సివిల్అప్పీలేట్పరిధి: సివిల్అప్పీల్నెంబరు2702 ఆఫ్2023.

కర్ణాటక పవర్ ట్రాన్స్మిషన్ ... vs శ్రీ. BG మనమోహన ప్రియాంక

28 ఏప్రిల్, 2023

1. బెంగుళూరులోని కర్ణాటక హైకోర్టు డివిజన్ బెంచ్ రిట్ అప్పీల్ నం. 698/2020లో వెలువరించిన తీర్పు మరియు ఉత్తర్వులను విభేదిస్తూ, ఆవేదన మరియు అసంతృప్తితో, ప్రస్తుత అప్పీల్ ను  దాఖలుచేశారు. రిట్ పిటిషన్ నం. 4667/2015లో విద్యాధిక సింగిల్ జడ్జి  ఒరిజినల్ రిట్ పిటిషనర్లకు సవరించిన పే స్కేల్‌లను చెల్లించాలని.  వారు  ఉద్యోగం లోనికి ప్రవేశించిన తేదీ నుండి నెలకు ప్రాథమిక వేతనం రూ. 9,745/- చెల్లించాలని ఆదేశించారు. సదరు తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ సమర్థించింది. దీనిపై అప్పీలుదారులు  కర్ణాటక పవర్ ట్రాన్స్మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఇకపై కార్పొరేషన్‌గా  ప్రస్తావిస్తాము) మరియు యితరులు  ప్రస్తుత అప్పీల్ ను దాఖలుచేశారు.

2. వాస్తవ రిట్ పిటిషనర్లు - ఇక్కడ ప్రతివాదులు ది.06.10.2007న అప్పీలుదారు కార్పొరేషన్‌లో "అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్)"గా నియమించబడ్డారు. వారి పే స్కేల్ నెలకు. రూ. 9,470 – 20,470/-. అప్పీలుదారు కార్పొరేషన్ ది.01.04.2003 నుండి పే స్కేల్‌లను సవరిస్తూ 27.09.2006 తేదీన సంభందిత శాఖా పరమైన ఆదేశాలాను జారీ చేసింది.

2.1 ఆ తర్వాత, మరో శాఖా పరమైన ఆదేశము జారీ చేయబడింది, ఇది ది.01.04.2003 నుండి అమలులోకి వచ్చేలా ఉద్యోగుల శ్రమను పరిగణనలోకి తీసుకుని 2% వేతన పెంపును పరిగణించాలని తెలిపింది. వేతనంలో 2% పెంపును మంజూరు చేసేటప్పుడు తగిన లక్ష్యాన్ని నిర్దేశించవచ్చునని,యాజమాన్యం నుండి నుండి అనుమతి పొందవచ్చునని తెలిపింది. ది.01.04.2003 నుండి అమలులోకి వచ్చే 12% (10+2%) ద్వారా పే స్కేల్‌ల సవరణకు ఆమోదాన్ని మంజూరు చేస్తూ 02.06.2008 తేదీన శాఖా పరమైన ఆదేశాలు జారీ చేశారు. 01.04.2009 నుండి, 2% వేతన సవరణకు సంబంధించిన వేతన వ్యత్యాస మొత్తాన్ని వారు వారి విధినిర్వహణా పరమైన పనితీరు లక్ష్యాలను చేధించిన తర్వాత చెల్లించాలని పేర్కొంది. ఒరిజినల్ రిట్ పిటిషనర్లు 2007 సంవత్సరంలో నియమితులైనందున, వారికి అదనపు 2% వేతన సవరణ ప్రయోజనం మంజూరు కాలేదు. అందువల్ల, వారు విద్యాధిక సింగిల్ జడ్జి ముందు రిట్ పిటిషన్‌ను దాఖలు చేశారు.

ఆయన, వేతన సవరణను పొడిగిస్తూ వారి వేతనాన్ని తిరిగి నిర్ణయించాలని ఆదేశిస్తూ వారికి అనుకూలంగా తీర్పు యిచ్చారు.. అనగా, 10+2% = 12% అంటే రూ. 9,745/- వేతనం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) పోస్టుకు ప్రాథమికంగా ఉంటుంది. సదరుతీర్పులో వారి నియామకం తేదీ నుండి ప్రయోజనం మంజూరు చేయబడింది.విధ్యాధిక సింగిల్ జడ్జి, సదరు తీర్పులో బకాయిలపై 8% వడ్డీని కూడా చెల్లించాలని ఆదేశించారు.సదరు సింగిల్ జడ్జి యిచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీలు దాఖలు చేశారు. దానిలో డివిజన్ బెంచ్, ది 04.11.2020 నుండి బకాయిలు చెల్లించే తేదీ వరకు గల బకాయి మొత్తంపై సంవత్సరానికి 8% చొప్పున వడ్డీని చెల్లించాలని విధ్యాధిక సింగిల్ జడ్జి ఆదేశాలను తొలగించే మేరకు అప్పీల్‌ను పాక్షికంగా అనుమతించింది. అయితే, మూలవేతనంలో 12% జోడించి, తదనుగుణంగా వేతనాన్ని సవరించాలని ఆదేశిస్తూ సింగిల్ జడ్జి యిచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ సమర్ధించింది.

2.2 హైకోర్టు డివిజన్ బెంచ్ ఆమోదించిన తీర్పు మరియు ఉత్తర్వు ప్రస్తుత అప్పీలుకు సంబంధించిన అంశం.

3. అప్పీలుదారు(ల) తరపున హాజరైన ASG విధ్యాధిక శ్రీ KM నటరాజ్ మరియు ప్రతివాదుల తరపున సీనియర్ న్యాయవాది శ్రీ PV సురేంద్రనాథ్ వినిపించిన వాదనలను విన్నాము.

3.1 సంబంధిత పక్షాల తరపున హాజరైన న్యాయవాదుల వాదన విన్న తర్వాత మరియు సంబంధిత శాఖాపరమైన ఆదేశాలు చూసిన తర్వాత, ముఖ్యంగా, 27.09.2006 మరియు 02.06.2008 నాటి శాఖాపరమైన ఆదేశాలు/ఆర్డర్‌లను చూస్తే, అసలు రిట్ పిటిషనర్లు 2007 సంవత్సరంలో నియమితులైనప్పటికీ. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) పోస్టుకు ప్రస్తుతం ఉన్న వేతనానికి అదనంగా 12% జోడించి వేతన సవరణ ప్రయోజనం పొందేందుకు అర్హులు అని తెలుస్తుంది. వారికి 10% అదనపు చెల్లింపుకు సంబంధించి ఎలాంటి వివాదం లేదు. అయితే, వివాదం మాత్రం 2% అదనంగా జోడించడంపై ఉంది. అసలు రిట్ పిటిషనర్లుగ 2007 సంవత్సరంలో నియమించబడ్డారని, ఆ తర్వాత వేతన సవరణ చేశారని, అందువల్ల వారు ప్రాథమిక వేతన స్కేల్‌లో వేతనాన్ని పొందవలసి ఉంటుంది, కావున వారు 2% అదనపు ప్రయోజనాన్ని పొందడానికి అర్హులు కారు అనే వాదనలో బలంలేదు. ఎందుకంటే, మనం ది.27.09.2006 మరియు 02.06.2008 నాటి శాఖాపరమైన ఆదేశాలు/ఆర్డర్‌లను కలిపి చదివితే, ది02.06.2008 నాటి శాఖాపరమైన ఆదేశాలు/ఆర్డర్‌లో పేర్కొన్న షరతులకు లోబడి, ది01.04.2003 నాటికి వారు విధుల్లో/ ఉద్యోగంలో ఉన్నారా లేదా అనేదానికి సంభధంలేకుండా, వాటిని నెరవేర్చిన ఉద్యోగులందరూ ప్రస్తుత వేతనంతో సంబంధం లేకుండా అదనంగా 2%కి అర్హులు. కానీ, అప్పీలుదారు(లు) తరపున వారి వాదనల ప్రకారం, ది.01.04.2003

నాటికి ప్రతివాదులు నియమించబడనందున మరియు వారు తదనంతరం 2007 సంవత్సరంలో నియమితులయ్యినందువల్ల, కష్టపడి పని చేయకుండా అదనపు 2%కి అర్హులు కాదు. అదే సమయంలో, ASG శ్రీ నటరాజ్, అప్పీలుదారు(ల) తరపున వాదనలు వినిపిస్తూ అసలు రిట్ పిటిషనర్లు స్వయంచాలకంగా (ఆటోమేటిక్ గా) అదనపు 2%కి అర్హులు కాకూడదని మరియు అది కూడా వారి ప్రారంభ నియామకం తేదీ నుండి అమలుచేయకూడదని వాదించారు. ది.02.06.2008 నాటి శాఖాపరమైన ఆదేశాలు/ఆర్డర్ల ప్రకారం 2% వేతన పెంపును మంజూరు చేసేటప్పుడు తగిన లక్ష్యాన్ని నిర్ణయించాల్సిన అవసరం ఉంది. తదనుగుణంగా, పేర్కొన్న ప్రతిపాదనకు యాజమాన్యం నుండి వారి అనుమతిని పొందవలసి ఉందని గమనించాలి. ది.01.04.2009 నుండి, సంబంధిత అధికారుల పనితీరు లక్ష్యాలను సాధించిన తర్వాత 2% వేతన సవరణకు సంబంధించిన వ్యత్యాసాల మొత్తాన్ని విడుదల చేయాల్సి ఉంది. వారి వేతన సవరణ మొదటి మదింపు ఏప్రిల్, 2009లో నిర్వహించాలి మరియు రెండవ మదింపు ఏప్రిల్‌లో నిర్వహించాలి, 2010. అంతేకాకుండా, మొదటి సంవత్సరంలో రిట్ పిటిషనర్లందరినీ ప్రయోగకర్తలుగా/ప్రొబేషనర్లుగా నియమించబడ్డారని మనం గమనించాల్సిన అవసరం ఉంది. నిబంధనల ప్రకారం, ప్రొబేషనర్లుగా వారిని కనీస బేసిక్ పే స్కేల్‌లో ఉంచాలి. ఆ సంబంధిత సమయంలో రూ. 9,470/- కాబట్టి, విద్యాధిక  సింగిల్ జడ్జి మరియు హైకోర్టు డివిజన్

బెంచ్ వారి తీర్పుల్లో పేర్కొన్న విధంగా సదరు ఉద్యోగులు వేతనాన్ని, వారి నియామకం తేదీ నుండి స్వయంచాలకంగా/ ఆటోమేటిక్ గా ప్రాథమిక వేతనానికి 2% జోడించడం ద్వారా పే స్కేల్‌ను సవరించాలని ఆదేశించడం సమర్థనీయము కాదు.

4. పైన పేర్కొన్న కారణాల దృష్ట్యా, ప్రస్తుత అప్పీల్ దారులు పాక్షికంగా విజయం సాధించించారు. విధ్యాధిక సింగిల్ జడ్జి జారీ చేసిన ఉత్తర్వు, అలాగే హైకోర్టు డివిజన్ బెంచ్ జారీ చేసిన ప్రశ్నార్థకరమైన తీర్పు ప్రకారం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) పోస్టుకు వారి ప్రాథమిక నియామకం తేదీ నుండి ప్రస్తుత వేతనంతో పాటు అదనంగా 2% అదనంగా చెల్లించాలని ఆదేశిస్తూ యిచ్చిన ఉత్తర్వులను రద్దు చేస్తూ, పక్కన పెట్టబడింది. కానీ అసలైన రిట్ పిటిషనర్లు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్)లు ది.02.06.2008 నాటి శాఖాపరమైన ఆదేశాలు/ఆర్డర్‌లో పేర్కొన్న షరతుల లోబడి పనితీరు లక్ష్యాలను సాధించినట్లయితే వారు 2% అదనపు ప్రయోజనానికి అర్హులు.

ఈ మార్పులతో, ప్రస్తుత అప్పీల్ ను పరిష్కరించడమైనది.

........................................ J. [MR షా]

...................................... J. [CT రవికుమార్]

న్యూఢిల్లీ;

28 ఏప్రిల్  2023